మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

త్యాగానికి ప్రతిరూపం

బక్రీద్..!!

- తండ్రీ కొడుకుల త్యాగనిరతికి నిదర్శనం.. - నేడు బ'క్రి'ఈద్ పండుగ..

భూత్పూర్,జూన్ 16,ప్రభాతవార్త : ముస్లింలు ఏడాదిలో జరిపే అతిపెద్ద రెండు పండుగలలో బక్రీద్ ఒకటి.ఇస్లామిక్ క్యాలండర్ ప్రకారం ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరిపే పెద్ద పండుగలలో ఉపవాస దీక్షల పండుగ ఈద్-ఉల్-ఫితర్(రంజాన్) కాగా రెండోది బక్రీద్ పండుగనే చెప్పాలి.దుల్ హిజా చాంద్రమానం ప్రకారం పదో రోజు బక్రీద్ పండుగను జరుపుతారు.బక్రీద్‌ను ఈద్-ఉల్-అదా, ఈద్-ఉల్-హిజా(ఈద్-ఉల్-జుహా) అని పిలుస్తారు.త్యాగానికి ప్రతిరూపంగా చెప్పబడే ఈ పండుగను ఖుర్బాన్ ఈద్ అని కూడా కొందరు ముస్లింలు భావిస్తారు.ముస్లింలు ఈ పండుగను అల్లా పట్ల అచంచల భక్తిభావం కల్గిన ఇద్దరు తండ్రీ కొడుకుల త్యాగనిరతికి నిదర్శనంగా ఈ పండుగ ప్రత్యేకతగా ముస్లిం మత పెద్దలు,ఇమామ్‌లు చెబుతారు.వేల సంవత్సరాల క్రితం అల్లాయైన ప్రపెట్ మొహ్మద్ మావన వాలిని సన్మార్గంలో నడిపేందుకు భూమిపైకి 80వేల మంది ప్రవక్తలను పంపాడట.వీరిలో పపెట్ ఇబ్రహీం ప్రవక్త ఒకరు.ఈయనే ముస్లింల పవిత్ర స్థలమైన మక్కా లో కాబాను నిర్మించుకున్నారు.అల్లా ఇబ్రహీంను పరీక్షింప తలచి ఇబ్రహీంకు కొన్ని కఠోర పరీక్షలు పెడతారు.ఇబ్రహీం ఆయన సతీమణి అజీరాలకు చాలా కాలంగా సంతానం కలగదు. అల్లా దయవల్ల ఈ దంపతులకు ఓ కుమారుడు జన్మిస్తాడు, వీరు ఆ బిడ్డకు ఇస్మాయిల్ అని నామకరణం చేసి అల్లారు ముద్దుగా పెంచుతారు.అల్లా వీరిని పరిక్షింప తలచి ఇబ్రహీంకు తన కొడుకు ఇస్మాయిల్‌ను తన కోసం బలి ఇవ్వాలని ఓ కల కల్పిస్తాడట.ఆ కలలో ఇబ్రహీం తన అల్లారు ముద్దుగా పెంచుతున్న ఇస్మాయిల్‌ను అల్లా బలికోరినట్లు కలకంటా డట.పదే పదే ఇదే కల వస్తుండడంతో ఇబ్రహీం తన ప్రియ పుత్రుడైన బలి ఇవ్వడం ఇష్టం లేక ఒంటెను బలిస్తాడట.ఇది సమ్మతించని అల్లా తన కుమారుడైన ఇస్మాయిల్‌నే బలివ్వాలని

ఈద్గా వద్ద పనులు చేస్తున్న దృశ్యం

కోరతాడట.అల్లా కలలోకొచ్చి తనను బలివ్వాలని కోరిన సంగతిని తన కుమారుడైన ఇస్మా యిల్‌కు ఇబ్రహీం చెప్పగా ఇస్మాయిల్ తన తండ్రి తనమీద ప్రేమతో తనను బలిచ్చేం దుకు తన తండ్రి ఇబ్రహీం మన సొప్పుతుందోలేదోనన్న సందేహంతో కళ్లకు గంతలు కట్టుకుని నరికి తనను బలివ్వాలని తండ్రి ఇబ్రహీంను ఇస్మాయిల్ కోరతాడట.తండ్రీకొడుకు లిరువురు అల్లాపట్ల అచంచల ప్రేమ,భక్తిని దేవుడు పరీక్షిస్తున్నా డని వీరికి తెలియదు.అల్లా కోరిక మేరకు తండ్రి ఇబ్రహీం తన కుమారుడైన ఇస్మాయిల్ సలహామేరకు ఒక పెద్దమొద్దు పై ఇస్మాయిల్ తలను ఉంచి నరి కేందుకు సిద్ధమౌతాడట.తన పట్ల అచంచల భక్తి,శ్రద్ధ,ప్రేమను గుర్తించిన అల్లా ఇస్మాయిల్ స్థానంలో మేకపోతు(పొటేల్)ను ఉంచుతాడట.అప్పుడు ఇబ్రహీం అల్లా కోసం తన కొడుకును నరికానని అనుకుంటుండగా అల్లా మహిమతో ఇస్మాయిల్ స్థానంలో పొటేలు నరకబడి ఉండడం చూసి తండ్రి కొడుకులిరువురు మిక్కిలి సంతోషించి అల్లా పరిక్షను తెలుసుకున్న వీరు నాటి నుంచి బక్రీ(పొటేళ్ల)లను బలి(ఖుర్బాన్) ఇస్తూ మిక్కిలి సంబరంగా బక్రీద్ పండుగను ఎంతో ఘనంగా జరుపుతున్నారు.ముస్లింలు తన శక్తికొలది కొమ్ములు తిరిగిన పొటేళ్లను కొనుగోలు చేసి ఖుర్బాన్ చేసిన పొటేళ్లను మూడు భాగాలుగా విభజించి ఆ మాంసంలో ఓ భాగాన్ని తన కుటుంబం కోసం,రెండో భాగాన్ని బంధువులు,స్నేహితులకు,మూడో భాగాన్ని నిరుపేదలకు పంచిపెట్టి అల్లా పట్ల తమకున్న ప్రేమ,భక్తిప్రపత్తిని చాటుతారు.పండుగ రోజు ముస్లింలు తెల్లవారక మునుపే లేచి స్నానాదులు ముగించుకుని నమాజ్ చేసి పొటేళ్లను బలిచేసి మాంసాన్ని మూడు సమాన భాగాలు చేసి తొలి భాగాన్ని కుటుంబ సభ్యుల కోసం వంటకాలు చేయిస్తారు.రెండో,భాగాన్ని బంధువులు,స్నేహితులకు పంచుతారు.మూడో భాగాన్ని నిరు పేదలకు పంచి కుత్బాకు వెళ్లి కొత్త దుస్తు లు,శేర్వానిలతో వెళ్లి నమాజ్ పూర్తి చేసుకుని తిరిగి ఇంటికి వచ్చి కుటుంబ సభ్యులతో కుటుంబ సభ్యుల,బంధువు లు,స్నేహితులతో కలిసి పొటేల్ మటన్‌తో రుచికరంగా తయారు చేసిన మటన్ బిర్యానీ,మటన్ కూర్మా,మటన్ కీమా,బునా కలేజాను ఇంటిల్లిపాది తింటూ ఆస్మాదిస్తూ విందు భోజనం చేస్తుంటారు. వీటితో పాటు షీర్ కూర్మా, ఖీర్‌లను సేవిస్తూ ఆస్వాది సుంటారు.ఇలా బక్రీద్ పండుగ ముస్లింలు ఇటు భక్తితోను,అటు ఆహ్లాదకరంగాను ఎంతో ఘనంగా నిర్వహిస్తారని చెప్పవచ్చు.

మహబూబ్‌నగర్ కలెక్టర్‌గా

బి.విజయేందిర బోయి

కలెక్టర్‌కు స్వాగతం పలికిన రెవెన్యూ అదనపు కలెక్టర్‌లు, పలు శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు

మహబూబ్‌నగర్‌బ్యూరో జూన్16 ప్రభాతవార్త: మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్‌గా బి.విజయేందిర బోయి ఆదివారం బాధ్యతలు స్వీకరించారు.జిల్లాకు చేరుకున్న నూతన జిల్లా కలెక్టర్‌కు అర్‌బి అతిథిగృహం వద్ద పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్ రావు,అదనపు ఎస్పి రాములు,అర్‌డిఓ నవీన్ స్వాగతం పలికారు.అనంతరం నేరుగా జిల్లాకలెక్టరేట్‌లో తన చాంబర్‌కు చేరుకున్న కలెక్టర్ అధికారికంగా బాధ్యతలు చేపట్టారు.

కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న విజయేందిర బోయి

కలెక్టర్‌కు స్వాగతం పలుకుతున్న జిల్లా అధికారులు

కొత్త కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లా కలెక్టర్‌ను ఛాంబర్లో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎస్.మోహన్ రావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.కృష్ణ, డిపిఆర్‌ఓ శ్రీనివాస్,షెడ్యూల్డ్ కులాల అభివృద్ధిశాఖ డిడి పాండు, లీడ్ డిస్ట్రిక్టు మేనేజర్ భాస్కర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి శంకర్, రెడ్ క్రాస్‌సొసైటి చైర్మన్ ఏ.నటరాజు, వివిధశాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలెక్టర్‌కు పూలబొకేలు అందించి సాదరంగా కలిశారు. అనంతరం తాహసిల్దార్‌లతో టెలీ కాన్ఫరెన్సు నిర్వహించారు. ధరణి పెండింగు దరఖాస్తులు, సోమవారం బక్రీద్ పండుగ సందర్భంగా ఏర్పాట్లపై సమీక్షించి సూచ నలు చేశారు.

వనపర్తి జిల్లా కలెక్టర్‌గా

ఆదర్శ్ సురభి..

జిల్లాలో విద్యా, వైద్యం, ప్రజా సమస్యల పై మొదటి ప్రాధాన్యత ఉంటుంది....! జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వనపర్తి జిల్లా కలెక్టర్ గా నియమితులైన ఆదర్శ్ సురభి శుభాకాంక్షలు...! రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా.జిల్లెల చిన్నారెడ్డి

బాధ్యతులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి జూన్ 16 ప్రభాతవార్త : జిల్లాలో ప్రజల సమస్యల పరిష్కారంతో పాటు విద్యా, వైద్యం పై ప్రాధాన్యత ఉంటుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. 2018 బ్యాచ్ ఐ.ఏ.ఎస్ అయిన ఆదర్శ్ సురభి ఆదివారం వనపర్తి జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ గా బాధ్యతలను స్వీకరించారు. అంతకుముందు అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నగేష్ కొత్తగా నియమితులైన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ను ఐ.డి.ఒ.సి ప్రాంగణంలో పూల మొక్కతో సాదర ఆహ్వానం పలికారు. వనపర్తి జిల్లా కలెక్టర్‌గా

శుభాకాంక్షలు తెలిపిన ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి

సి.టి.సి పై సంతకాలు చేసి బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రజల సమస్యలకు పరిష్కారం చూపడంతో పాటు విద్యా పరంగా అభివృద్ధి చేసేందుకు, ప్రజలకు నాణ్యమైన వైద్యం అందేవిధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వనపర్తి జిల్లాకు కలెక్టర్ గా నియమితులై బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ ను రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా. జిల్లెల చిన్నారెడ్డి పూల బోకే ఇచ్చి శాలువతో సన్మానం చేస్తూ తన శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అభివృద్ధికి సమన్వయంతో కలిసి కృషి చేద్దామని పేర్కొన్నారు. తనవంతు పూర్తి సహకారం అందిస్తానని ప్రణాళిక సంఘం అధ్యక్షులు తెలియజేశారు. అనంతరం జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది కలెక్టర్‌కు మొక్కలు ఇచ్చి స్వాగతం పలికారు. డి.పి ఆర్.ఒ సీతారం, మార్కెటింగ్ అధికారి స్వరణ్ సింగ్, డి.ఈ.ఒ గోవిందరాజులు, యూత్ అండ్ స్పోర్ట్స్ అధికారి సుధీర్ రెడ్డి, సి.పి.ఒ చంద్రశేఖర్ రాజు, సి.సెక్షన్ సూపరింటెండెంట్ రమేష్ రెడ్డి, డి.టి.మధు తదితరులు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

ప్రతి పంటకు సాగునీరు అందిస్తాం..

రైతులకు పంట రుణాలు మంజూరుకు ప్రభుత్వం కృషి భీమా ఫేజ్ 1 లిస్ట్ నుండి నీరు విడుదల దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

భీమా నీటికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే

కొత్తకోట జూన్ 16 ప్రభాతవార్త : ప్రతి రైతు పంటలకు సాగునీరు అందజేస్తామని రైతులకు పంటరుణాలు కూడా మా ప్రభుత్వం అందజేయాడానికి సిద్ధంగా ఉందని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కొత్తకోట, మదనపురం మండలాల శివార్లలోని భీమా ఫెజ్ 1 పంప్ హౌస్ నుండి అధికారులతో కలిసి దిగువకు నీటిని విడుదల చేశారు అనంతరం ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ భీమా ఫేజ్ 1 పంప్ హౌస్ నుంచి దిగువకు నీటిని విడుదల చేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. సకాలంలో వర్షాలు కురువడం వల్ల జూన్ నెలలోనే దిగువకు నీటిని విడుదల చేయడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నిర్మించిన ప్రాజెక్టుల వల్లనే నేడు ఉమ్మడి పాలమూరు జిల్లాలో రైతాంగానికి సాగునీరు. తాగునీరు అందుతుందని తెలిపారు. భీమా ప్రాజుక్టులు గత కాంగ్రెస్ ప్రభుత్వం అయంలోనే పునాది వేయడం జరిగిందని పేర్కొన్నారు.బీమా ప్రాజెక్టులకు ప్రాణం పోసింది మా ప్రభుత్వం అని అన్నారు. రైతులకు అండగా నిలిచిన ప్రభుత్వం ఎదైనా ఉంది అంటే అది కాంగ్రెస్ ప్రభుత్వమే అని అన్నారు. రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తానని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మాట ఇచ్చారని త్వరలో ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటాడని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిందని పేర్కొన్నారు. ఇంకా ఆరు గ్యారెంటీలు అమలు అయ్యే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. తదనంతరం సరళ సాగర్ లిఫ్ట్‌కు మోటర్ ఆన్ చేసి సరళ సాగర్ రిజర్వాయర్‌కు నీటిని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట మదనాపురం మండలలా కాంగ్రెస్ అధ్యక్షులు నాగన్న, బిచుపల్లి, ఎస్సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లెపాగు ప్రశాంత్, కిసాన్ సెల్ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ పద్మావతమ్మ, జిల్లా కార్యదర్శులు కృష్టారెడ్డి, బోయేజ్, మేస్త్రి శ్రీను, మీషెక్, నరేందర్ రెడ్డి, వడ్డే కృష్ణ, జగదీష్, మహేష్, సుభాష్, శ్రీకాంత్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్ జిల్లాలో

గంజాయి కలకలం..

- పోలీసుల అదుపులో ఇద్దరు మైనరు నిందితులు

గంజాయి

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 16 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలం గుడ్లనర్వ గ్రామంలో గంజాయి కలకలం రేపుతోంది. ఇద్దరు మైనరు యువకులు సిగరెట్లలో గంజాయి నింపుకొని సేవిస్తుండగా పోలీసులకు పట్టుబడ్డారు. ఇద్దరు యువకులను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నట్లు నాగర్‌కర్నూల్ సీఐ కనకయ్యగౌడ్ తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో చాపకింద నీరులా గంజాయి వాడకం విస్తరిస్తుంది. మొదట నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో గంజాయి వాడకం క్రమక్రమంగా పచ్చని పల్లెల్లోకి చొచ్చుకుపోయింది. ప్రధానంగా బిజినపల్లి మండల కేంద్రంతో పాటు పాలెం, కారుకొండ, గుడ్లనర్వ, ఖానాపూర్ తదితర గ్రామాల్లో గంజాయి వాడకం పెరిగిపోయింది. మైనర్ బాలురతో యువకులు గంజాయి సిగరెట్లలో పెట్టుకొని తాగుతున్నట్లు తెలుస్తోంది. పట్టణ శివారులు, నిర్మాణంలో ఉన్న భవనాలు, ఊరి బయట ఖాళీ ప్రదేశాలు, పాడుబడిన గదులను గంజాయి సేవించేందుకు యువకులు ఎంచుకుంటున్నట్లు సమాచారం.గంజాయి మత్తులో ఏదైన చిన్న గొడవ జరిగిన అధికంగా రియాక్షన్ కావడంతో మత్తులో ఏం చేస్తున్నారో కూడా తెలియకుండా దాడులకు సైతం దిగుతున్నారని పోలీసులు పేర్కొంటున్నారు. గంజాయిని జిల్లాలో పూర్తిగా నివారించేందుకు చర్యలు తీసుకుంటామని సీఐ కనకయ్యగౌడ్ పేర్కొన్నారు.

నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్‌గా బదావత్ సంతోష్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 16 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ జిల్లా నూతన కలెక్టర్‌గా బదావత్ సంతోష్ ఆదివారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఐఏఎస్‌ల బదిలీలలో భాగంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న బదావత్ సంతోష్ నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్‌గా బదిలీ అయిన సందర్భంగా ఆదివారం ఉదయం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్‌లో జిల్లా కలెక్టర్‌గా బదావత్ సంతోష్ బాధ్యతలు స్వీకరించారు. నూతన కలెక్టర్‌గా బాధ్యతలు

నూతన కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న పి.ఉదయ్‌కుమార్

కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న బాదవత్ సంతోష్

స్వీకరించిన జిల్లా కలెక్టర్‌ను కలెక్టరేట్ ఏఓ చంద్రశేఖర్, వెల్దండ తహసీల్దార్ రవికుమార్, కలెక్టర్ సీసీలు, వ్యక్తిగత సిబ్బంది ఖాజామైనుద్దిన్, గౌతమ్‌లు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం నూతన బదావత్ సంతోష్ క్యాంప్ కార్యాలయంలో బదిలీపై వెళ్తున్న కలెక్టర్ ఉదయ్‌కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. నూతన బాధ్యతలు చేపట్టిన నూతన కలెక్టర్ బదావత్ సంతోష్‌ను ఉదయ్‌కుమార్ పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

అల్లుడిని కొట్టి చంపిన మామ..

గద్వాల్ జిల్లా ఉండవల్లిలో ఘటన

అలంపూర్ జూన్ 16 ప్రభాతవార్త : కూతురిని బాధ పెడుతున్నాడని అల్లుడిని మామ అతి కిరాతంగా రాళ్లతో కొట్టి చంపిన ఘటన గద్వాల జిల్లా ఉండపల్లి మండల కేంద్రంలోని శనివారం రాత్రి చోటుచేసుకుంది. అందుకు సంబంధించి సీఐ రవి బాబు తెలిపిన వివరాల ప్రకారం. ఏపీ కర్నూల్‌కు చెందిన చాకలి దేవేందర్ కు ఉండపల్లి మండల కేంద్రానికి చెందిన చాకలి మద్దిలేటి కుమార్తె మహేశ్వరితో ఐదేళ్ల క్రితం వివాహం జరుగగా వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. పెళ్లై రెండేళ్ల నుంచి దేవేందర్ మద్యానికి అలవాటు పడి తరచూ భార్యతో గొడవ పడే వాడని తెలిపారు. ఈ కారణంగా మహేశ్వరి తల్లిగారింట్లోనే ఉంటోంది. అయితే శనివారం రాత్రి ఉండవల్లిలోని అత్తగారింటికి దేవేందర్ మద్యం సేవించి రాగా మామ అల్లుళ్ళ మధ్య గొడవ జరిగిందని ఈ

హత్య గురైన దేవేందర్

క్రమంలోనే వాళ్ళ మామ రాత్రి 12 గంటల సమయంలో దేవేందర్ ని అక్కడే ఉన్న రాయితో తల పై కొట్టి హత్య చేశారని సీఐ వెల్లడించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

225 యూనిట్లకు

జీరో బిల్లు..!

మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 16, ప్రభాతవార్త : గృహజ్యోతి పథకం కింద 200యూనిట్లలోపు విద్యుత్ వినియోగించుకున్న వారికి జీరో బిల్లులు అందజేస్తున్నది. ఇందులో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలం పోలెపల్లి గ్రామంలో 225యూనిట్లు వినియోగించుకున్న వినియోగదారుడికి సైతం విద్యుత్ శాఖ అధికారులు జీరో అందజేశారు. అదేలా అనుకుంటున్నారా..ప్రభుత్వ నిబంధనలు మేరకు 31రోజులు యూనిట్‌గా తీసుకుంటారు. అయితే పోలెపల్లికి చెందిన శంకరయ్య గౌడ్ యూఎస్‌సీ

- మిగతా2లో..

పోలెపల్లిలో జీరో బిల్లు అందేసిన దృశ్యం

హైస్కూల్ విద్యాకమిటీ ప్రమాణ స్వీకారోత్సవంతో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్

గద్వాల ప్రతినిధి జూన్ 16 ప్రభాతవార్త: గద్వాల జిల్లా కేంద్రంలోని లింగంబావి కాలనీ సమీపంలో గల విశ్వేశ్వరయ్య మెమో రియల్ హైస్కూల్ నందు విద్యాక మిటీ నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ బియస్ కేశవ్ హాజరయ్యారు. ఈ సందర్భం గా విద్యాకమిటీ నూతన చైర్మన్ పి.సాయిబాబా, కి ఉపాధ్యక్షులు బి.జయప్రకాశ్ కి కార్యవర్గ సభ్యులకు పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో ఘనం గా సత్కరించి శుభాకాంక్షలు తెలియ జేయడం జరిగింది. అనంతరం చైర్మన్ కేశవ్ కి నూతన చైర్మన్ కార్యవర్గ సభ్యులు పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీను, మురళి, బండలపాడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బి.కోటేశ్, వడ్డే కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ ఫామ్ తోటలకు దరఖాస్తులు స్వీకరించబడును

వీపనగండ్ల జూన్ 16 ప్రభాతవార్త : మండలంలోని ఆయిల్ ఫామ్ తోటలు వేసే రైతులు భూముల వివరాలను తో కూడిన దరఖాస్తులు ఇవ్వాలని ఆగ్రికల్చర్ హెచ్ ఓ కృష్ణయ్య కోరారు ఆయన ఈ సందర్భంగా ఆదివారం నాడు మాట్లాడుతూ రైతులకు నీటి వసతి (బోరు లేదా బావి) ఉన్నట్లయితే ఆయిల్ పంట సాగు చేయగలరని మనవి. ఆయిల్ ఫామ్ నాటిని 3వ సంవత్సరం నుంచి పంట కోత మొదలు అవుతుంది నెలకు రెండు సార్లు పంట కోతకు వస్తుంది ఈ విధంగా 25-30 సంవత్సరాల వరకు పంట దిగుబడి పొందవచ్చు. నిరంతరం ఆదాయం పొందవచ్చు ఆయిల్ ఫామ్ చట్టం 1993 ప్రకారం ప్రభుత్వం నిర్దేశించిన కంపెనీ మీ ఆయిల్ ఫామ్ పంటను ప్రభుత్వం నిర్దేశించిన ధరకే కొనుగోలు చేస్తుంది. మీ పంటను ఉద్యాన శాఖ, ఆయిల్ ఫామ్ కంపెనీ అధికారులు నిరంతరం పర్యవేక్షించి తగిన సలహాలు సూచనలు ఇస్తారు. ఆయిల్ ఫామ్ మొక్కలు, డ్రిప్ పరికరాలు సబ్సిడీలో అందిస్తుంది. ఆయిల్ ఫామ్ అంతర పంటలకు నిర్వహణ ఖర్చుల కోసం ఎకరాకు 4200/- చొప్పున 4 సంవత్సరాల వరకు సబ్సిడి నగదును బ్యాంక్ ఖాతాలో జమ చేయబడును అని తెలిపారు.

నీట్‌లో పత్రిభ సాధించిన అఖిల్‌కు సన్మానం

వీపనగండ్ల జూన్16 ప్రభాతవార్త:వీపనగండ్ల గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు జొల్లు గంగన్న, శ్యామల దంపతుల కుమారుడు జొల్లు అఖిల్ నీట్ పరీక్ష ఫలితాలలో 720 మార్కులకు గాను 645 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు ఆదివారం నాడు శాలువతో కప్పి సన్మానించారు అనంతరం వారు మాట్లాడుతూ తమ స్నేహితుని కుమారుని 1996 సంవత్సర పదవ తరగతి స్నేహితులు శాలువా, పూల బొకేతో సన్మానించి అభినందనలు తెలియజేసినట్లు వారు తెలిపారు అతడు వర్గాలకు సంబంధించిన బిడ్డలు పై చదువులలో తమ ప్రతిభను కనపరచాలని అప్పుడే వారు తల్లిదండ్రులకు సంతోషం ఉంటుందని వారు ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో పదవ తరగతి స్నేహితులు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోదల బీరయ్య యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎస్.రవీందర్ రెడ్డి, ఈనాడు విలేఖరి ఆంజనేయులు, క్యూ న్యూస్ విలేకరి సూర్యనారాయణ, సి.ఆర్.పి వెంకటేష్, ఫోటో గ్రాఫర్ రఘు, మెడికల్ ఎగ్జిక్యూటివ్ దయ్యపు నాగశేషి తదితరులు పాల్గొన్నారు.

225 యూనిట్లకు జీరో బిల్లు..!

మొదటి పేజీ తరువాయి భాగం..

నెంబర్ 103769211కు సంబంధించి గత నెల4 తారీఖు (04.05.2024)నుంచి ఈనెల 8వ తారీఖు (08.06.2024)వరకు మొత్తం 225 యూనిట్ల విద్యుత్ వినియోగించుకున్నారు. అయితే సగటున నెలకు 200యూనిట్లలోపు విద్యుత్ వినియోగించినట్లు గుర్తించి మొత్తం రూ.1067 బిల్లు రాగా జీరో బిల్లు అందజేశారు. అయితే చాలా మంది 31రోజులు అయ్యాక బిల్ రీడర్ బిల్లు నమోదు చేయడంతో 200యూనిట్లు దాటితే తమకు బిల్ వర్తించదనే భావనలో ఉంటారని అది సరికాదని ఈ విషయాన్ని వినియోగదారులు గుర్తించాలని జడ్చర్ల డీఈ కృష్ణమూర్తి తెలిపారు. అయితే బిల్ రీడర్లు ఒకటి, రెండు రోజులు ఆలస్యంగా బిల్ నమోదు చేసినా సగటున తీసుకొని జీరో బిల్లులు అందజేయనున్నారు. గృహజ్యోతి పథకం నిరంతర ప్రక్రియ అని, ప్రతి ఒక్కరూ మీటరుకు తెల్లరేషన్‌కార్డు, ఆధార్ కార్డు లింక్ చేయాలని సూచించారు. ఎన్నికల కోడ్ కారణంగా కాస్త ఆలస్యం అయిందని, ప్రతి ఒక్కరూ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఈ సూచించారు.

భక్తి శ్రద్ధలతో సుదర్శన హోమం..

- ఆకట్టుకున్న పార్వతి హరికథ

- నేడు భక్త లక్ష్మీనరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం

బహోత్సవాల్లో భాగంగా హోమ కార్యక్రమాలు నిర్వహిస్తున్న దృశ్యం

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 16 ప్రభాతవార్త:నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని కొల్లాపూర్ చౌరస్తా వద్ద గల శ్రీ భక్త లక్ష్మీనరసింహ స్వామి 6వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో బాగంగా ఆదివారం సుదర్శన హోమం కన్నుల పండువగా నిర్వహించారు. ఉదయం గణపతి పూజ, లక్ష్మీనరసింహ స్వామి హవణము, మంగళహరిత, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలతో 2వ రోజు కార్యక్రమాలు కన్నుల పండువగా ఘనంగా నిర్వహించారు. వ్యవస్థాపక ధర్మకర్త శ్రీమతి కాశింశెట్టి విజయలక్ష్మి స్వామి వారి ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆధ్యాత్మిక ధార్మిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉదయం పద్మాలయ ఆచార్య ఆధ్వర్యంలో పార్వతి కళ్యాణంపై హరికథ కార్యక్రమాన్ని, పార్వతీ కళ్యాణ మహోత్సవ కావ్యాన్ని కళ్లకు కట్టినట్లు వివరించారు. హరికథ కావ్యం భక్తులను పరవశింపజేసింది. సోమవారం శ్రీ భక్త లక్ష్మీనరసింహ స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగా వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మ కర్త శ్రీమతి కాశింశెట్టి విజయలక్ష్మి పేర్కొన్నారు. స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆమె కోరారు.

మధ్య దళారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

గద్వాల ప్రతినిధి జూన్ 16 ప్రభాతవార్త: భవన నిర్మాణ రంగ కార్మికులకు అన్యాయం చేస్తున్న మధ్య దళారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యాక్షుడు ఉప్పేర్ నరసింహ డిమాండు చేశారు. ఆదివారం ధరూర్ మండల కేంద్రంలో జరిగిన సిఐటియు జనరల్ బాడీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికుల కోసం కార్మిక సంఘాలు చేసిన సుధీర్ఘ పోరాటాల ఫలితంగా ప్రభుత్వం వివాహం అయితే ప్రసవాలకు సహజ మరణానికి పని ప్రదేశాలలో ప్రమాదానికి గురి అయి మరణిస్తే కార్మికులకు అండగా ఆర్థిక సాయం చేయాలన్నారు. నేరుగా కార్మికుల ఖాతాలో జమ చేస్తుందని అన్నారు. అయితే దీన్ని అవకాశంగా తీసుకుని కొంతమంది నిర్మాణరంగంలో పని చేయని వారికి కూడా లేబర్ కార్డులు అందజేస్తున్నారని విమర్శించారు. జిల్లాలో నిర్మాణరంగ కార్మికులు 30000 మంది ఉంటే కానీ భవన నిర్మాణ కార్డులు 50 వేలకు పైగా ఏవిధంగా జారీ చేస్తారని ప్రశ్నించారు.

కార్మికుల సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

వాస్తవంగా భవన నిర్మాణం రంగంలో పనిచేస్తున్న కార్మికులకు కాకుండా కార్మిక సంఘాల ముసుగులో కొంత మంది, మధ్య దళారులు మరికొంతమంది నిర్మాణ రంగంలో పనిచేయని వారికి అనర్హులకు డబ్బులు తీసుకుని భవన నిర్మాణ కార్మిక సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని విమర్శించారు. జిల్లా కార్మిక శాఖ అధికారులు గ్రామాలలో పర్యటించి వెల్ఫేర్ బోర్డు సంక్షేమ పథకాల గురించి అవగాహన కార్యక్రమాలు కల్పించాలని డిమాండు చేశారు. అదే విధంగా గత కొన్ని సంవత్సరాలుగా పెండింగులో ఉన్న భవన నిర్మాణ సంక్షేమ నిధులను వెంటనే విడుదల చేయాలని, వెల్ఫేర్ బోర్డు నిధులను నిర్మాణ రంగ కార్మికులకే ఖర్చు చేయాలని డిమాండు చేశారు. ప్రభుత్వం హమాలీలకు ప్రత్యేక అడ్డాలు ఏర్పాటు చేసి ఇన్సూరెన్సు సౌకర్యం కల్పించాలన్నారు. 60 సంవత్సరాల పై బడిన ప్రతి హమాలీకి పించన్ సౌకర్యం కల్పించాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు రామాంజనేయులు, నరసింహ, వివోఏ తిరుమల్, హమాలీ సంఘం నాయకులు మేకల నరసింహులు, గోవిందు, వీరేశ్, దేవదాస్, నర్సింలు, డివైఎఫ్ఐ నాయకులు , ఉప్పేర్ అంజి తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్త కుటుంబానికి అండగా నిలిచిన మాజీ ఎమ్మెల్యే ఆల

కొత్తకోట జూన్ 16 ప్రభాతవార్త : బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు కుటుంబానికి అండగా నిలుస్తామని దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. ఆదివారం కొత్తకోట మండలం కనిమెట్ట గ్రామానికి చెందిన బోయ భాస్కర్, అమడబాకుల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు శామ్ సుందర్ రెడ్డిలు ప్రమాదవశాత్తు మరణించారు. వారికి బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉండటంతో బిఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ ద్వారా వచ్చిన 2 లక్షల రూపాయల చెక్కులను కార్యకర్తల కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అందజేశారు. అనంతరం కుటుంబ సభ్యులకు ధైర్యం ఇచ్చి బిఆర్ఎస్ పార్టీ కుటుంబానికి అండగా ఉంటుందని పేర్కొన్నారు. తప్పకుండ మనం మళ్ళీ అధికారంలోకి వస్తామని కెసిఆర్ నాయకత్వంలో మళ్ళీ మనకు పూర్వ వైభవం వస్తుందని అన్నారు. ఎవరు కూడా కార్యకర్తలు నిరుత్సాహపడొద్దని పిలుపునిచ్చారు. కార్యకర్తలకు ఎ సమస్య వచ్చిన మేము అండగా ఉంటామని తెలిపారు. అనంతరం కనిమెట్ట గ్రామంలో బిఆర్ఎస్ కార్యకర్త బోయ శ్రీను కొన్ని రోజుల క్రితం మరణించారు.

కనిమెట్ట గ్రామంలో పార్టీ చెక్కును అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే

విషయం తెలుసుకున్న దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి గ్రామానికి చెరుకోని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆ తర్వాత అమడబాకుల గ్రామంలో శ్రీ బాలజీ ట్రేడర్స్ ఫరిటలైజర్స్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంగా కొత్తకోట మున్సిపల్ వైస్ పర్సన్ జయమ్మ మనవరాలి తోట్లే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ వామన్‌గౌడ్, ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్, మాజీ అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, మాజీ సిడిసి చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గులాబీ గోవిందు, యూత్ ప్రెసిడెంట్ నెహ్రూ వికాస్, గ్రామ పార్టీ అధ్యక్షుడు రాంచందర్ యాదవ్, రాములు, మాజీ సర్పంచ్ పరమేష్, మాజీ వార్డ్ నెంబర్, సురేష్ యాదవ్, వాకిటి పరిసరాములు, వెంకట రాములు, మాజీ వైస్ ఎంపీపీ బాలరాజు నాయకులు, ప్రభాకర్ రెడ్డి, నరసింహరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కావాలి రమేష్ బాలరాజు యాదవ్, నరుకుల రమేష్, మణికుమార్, బాలస్వామి, జమ్ములన్న, బాలన్న వాకిటి శీను, షాపురం వెంకటన్న, సిఎం మన్నెంకొండ, మంద కురుమూర్తి, పెద్దా కురుమాన్న, రాముడు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కూలీలకు సమగ్ర చట్టం అమలు చేయాలి

ఆత్మకూర్ జూన్ 16 ప్రభాతవార్త : రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ కూలీలకు సమగ్ర వ్యవసాయ చట్టం చేసి అమలు చేయాలని తెలంగాణ ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు హనుమంతు, రాజు తదితరులు డిమాండ్ చేశారు ఆదివారం రోజు ఆత్మకూరు మండలంలోని వివిధ గ్రామాలలో పర్యటించి వ్యవసాయ కూలీల సగ వీక్ష సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు ప్రతి సంవత్సరం 12 వేల రూపాయలు చెల్లిస్తానని ఎన్నికల హామీ అమలు చేసేందుకు తక్షణమే సమగ్ర వ్యవసాయ చట్టం చేసి అమలు చేయాలని తద్వారా వ్యవసాయ కూలీలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించేందుకు వీలు కలుగుతుందని వారు తెలిపారు వ్యవసాయ కూలీలకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీల మాదిరిగా పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు కల్పించాలని ప్రాథమిక చికిత్స కోసం వైద్యశాలలు ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలో ప్రధానంగా వ్యవసాయ కూలీలకు 12,000 ప్రతి మహిళకు 2500 రూపాయలు చోప్పున చెల్లిస్తామని హామీ ఇచ్చిన నేపథ్యంలో తక్షణమే అమలు చేసేందుకు చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు వ్యవసాయ కూలీలకు చెల్లించే 12,000 తో పాటుగా ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేసి ప్రమాదవాశాత్తు మరణించిన వ్యవసాయ కూలీలకు పెద్ద మొత్తంలో ఆర్థిక సాయం అందే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు అనంతరం తెలంగాణ ప్రగతిశీల వ్యవసాయ సంఘం ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నట్లుగా ప్రసాద్ వివరించారు. నూతన కమిటీ అధ్యక్షులుగా స్టీఫెన్ ఉపాధ్యక్షులుగా మాసన్న ప్రధాన కార్యదర్శిగా రాజు కోశాధికారిగా కురుమన్న సంఘ సభ్యులుగా సత్యనారాయణ పుల్లన్న తదితరులను ఎన్నుకున్నట్లుగా వారు తెలిపారు.

ఆత్మకూరు పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు నేతలు

నామకరణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

గద్వాల ప్రతినిధి జూన్ 16 ప్రభాతవార్త: గద్వాల జిల్లా కేంద్రంలోని హరిత హోటల్లో జరిగిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు దౌలన్న మనువడు నామకరణ మహోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరై చిన్నారి అక్షింతలు వేసి ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణరెడ్డి, ఎంపీపీలు రాజారెడ్డి, విజయ్, కౌన్సిలర్స్ మురళి, నాగిరెడ్డి, నరహరి, శ్రీనివాసులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నవీన్‌కుమార్ రెడ్డి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నమాజ్ వేళలు ప్రకటించిన మత పెద్దలు

ఆత్మకూర్ జూన్ 16 ప్రభాతవార్త : ముస్లిం సోదరులు పవిత్రంగా భావించి నిర్వహించుకునే బక్రీద్ పండుగను పురస్కరించుకొని ఆత్మకూరు పట్టణంలో నమాజ్ వేళలను ఆత్మకూర్ మసీద్ పెద్దలు ఆదివారం ప్రకటించారు ఉదయం ఎనిమిది గంటల 30 నిమిషాలకు మస్జీజే ఆజంజాహి నుంచి ఊరేగింపుగా వెళ్లి పట్టణ శివారులో గల ఈద్గా వద్ద నమాజ్ చేసుకోవాలని అదేవిధంగా జరుపుకోవాలని బక్రీదులు హక్కులు ముస్లిం సోదరులకు విజ్ఞప్తి చేశారు.

మున్సిపల్ కార్యాలయంలో ఉద్యోగ అవకాశం కల్పించండి

అమరచింత జూన్ 16 ప్రభాతవార్త : అమరచింత మున్సిపల్ కార్యాలయంలో ఉద్యోగ అవకాశం కల్పించాలని రిటైర్డ్ బిల్ కలెక్టర్ అంబదాస్ కుమారుడు కొంగరి కృష్ణమూర్తి మున్సిపల్ అధికారులను కోరారు. అమరచింత గ్రామపంచాయతీ ఏర్పాటు నుండి కొంగరి అంబదాస్ 50 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తూ ఆరోగ్యరీత్యా మున్సిపల్ ఏర్పడిన తర్వాత వీధులకు హాజరు కాకపోవడంతో అంబదాస్ వారసులకు అవకాశం కల్పించాలని అనేకమార్లు అధికారులకు విన్నవించిన ఫలితం లేదని ఆయన కుమారుడే కృష్ణమూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే మున్సిపల్ కార్యాలయంలో వివిధ కారణాలవల్ల తండ్రుల వారసత్వం ఆదర్శంగా తీసుకొని మున్సిపాలిటీలో వారి పిల్లలకు ఉద్యోగాలు ఇచ్చారని అలాంటి షరతులు అంబదాస్ కుటుంబానికి వర్తించవా అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్యాలయం సమావేశంలో కౌన్సిల్ సమావేశంలో పది మంది కౌన్సిలలో 9 మంది అంబదాస్ కుమారులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని మద్దతు తెలిపిన కొందరు స్వార్థపరుల వల్ల నాకు మున్సిపాలిటీలో ఉద్యోగం రాకపోవడం బాధకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మున్సిపల్ కార్యాలయం ముందు ఆమరణ నిరాహార దీక్షకు పూనుకుంటారని ఆయన తెలిపారు. ఈ విషయంపై మానవ హక్కుల కమిషన్కు ఫిర్యాదు చేశానని ఆయన తెలిపారు.

ఉద్యోగ అవకాశం కల్పించాలని మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేసిన కొంగరి కృష్ణమూర్తి

మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాధితుడికి ఆర్థికసాయం

కల్వకుర్తి, జూన్ 16 ప్రభాతవార్త:కల్వకుర్తి పట్టణానికి చెందిన అబ్దుల్ గఫార్ పుట్టకతో మూగ, చెవుడు. ఇతను వృత్తిరీత్య టైలర్ పనిచేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. ఇటీవల అబ్దుల్ గఫార్‌కు పేగుకు ఆపరేషన్ కావడంతో ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న మిత్ర ఫౌండేషన్‌సభ్యులు ఆదివారం అబ్దుల్ గఫార్‌ను పరామర్శించి మిత్ర ఫౌండేషన్ తరుపున రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. మిత్ర ఫౌండేషన్ తరుపున అబ్దుల గఫార్ కుటుంబానికి భవిష్యత్తులో సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో మిత్ర ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

రైతు భరోసానితులను తక్షణమే విడుదల చేయాలి సిపిఐ డిమాండ్

ఆత్మకూర్ జూన్ 16 ప్రభాతవార్త : ప్రస్తుల ఖరీఫ్ సీజన్లో వ్యవసాయ పనులు ప్రారంభమైన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రైతులకు అందజేయాల్సిన రైతు భరోసా నిధులను తక్షణమే రైతు ఖాతాల్లో జమ చేయాలని సిపిఐ అనుబంధ సంఘమైన వ్యవసాయ సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షులు రాబర్ట్ విజ్ఞప్తి చేశారు ఈ మేరకు ఆయన ఆదివారం రోజు ఆత్మకూరులో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఖరీఫ్ సీజన్లో చెల్లించాల్సిన నిధులను ఏ మాత్రం అలసత్వం ప్రదర్శించకుండా రైతులకు పెట్టుబడి సాయంగా అందించే కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా కొనసాగించాలని ఈ నెల చివరినాటికి రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా నిధులు విడుదల చేస్తామని ప్రకటించినప్పటికి గత వారం పది రోజులుగా వ్యవసాయ పనులు నిర్విఘ్నంగా కొనసాగుతున్న నేపథ్యంలో తక్షణమే ఎకరాకు 7500 చొప్పున రైతు ఖాతాల్లో జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు అదేవిధంగా అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రధాన హామీ అయినటువంటి రెండు లక్షల రూపాయల రుణమాఫీని తక్షణమే అమలు చేసి రైతులకు కృత రుణాలు చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు రెండు లక్షల రూపాయల అవుతుందని నమ్మకంగా ఉన్నటువంటి రైతులను బ్యాంకర్లు మాత్రం తమకు చెల్లించాల్సిన రుణాలను తక్షణమే చెల్లించాలంటూ వనపర్తి జిల్లాలో బ్యాంకర్లు రైతులను ఒత్తిడికి గురి చేస్తున్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించి తక్షణమే బ్యాంకర్లకు రైతులను ఎలాంటి ఇబ్బంది పెట్టకుండా ఉండాలని ఆదేశాలు జారీ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు లేనిపక్షంలో తమ వ్యవసాయ సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలకు పునుకుంటామని ఆయన హెచ్చరించారు ఆయన వెంబడి స్థానిక సిపిఐ నాయకులు మోష అబ్రహం తదితరులు ఉన్నారు.

వనపర్తి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్

నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం...!

ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి

వనపర్తి ప్రతినిధి జూన్ 16 ప్రభాతవార్త : వనపర్తి పట్టణంలో ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన వనపర్తి జిల్లా రైస్ మిల్లర్స్ నూతన ప్రమాణస్వీకారంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి పాల్గొని నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. చిన్నారెడ్డి మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో మొత్తం 195 రైస్ మిల్స్ ఉన్నాయి అందులో 82 మాత్రమే బాగా పనిచేస్తున్నాయి ఈ సారి అన్ని రైస్ మిల్లర్లకు వరి ధాన్యం కేటాయించడం జరుగుతుంది ప్రాజెక్టుల ద్వారా నీరు వరి రైతులకు అందితే పంటలు బాగ పండితే రైస్ మిల్లర్లకు లాభం చేకూరుతుంది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్నవడ్లకు 500 బోనస్ ఇవ్వడం ద్వారా రైతులకు మద్దతు ధర కల్పించినట్లు అవుతుంది. ఈ పద్ధతి ఈ ఖరీఫ్ సీజన్ నుంచి అమలవుతుంది ఈ మధ్యలోనే నేను హైదరాబాద్‌లో ప్రపంచ వరి సదస్సులో పాల్గొనడం జరిగింది. విదేశీ ప్రతినిధులతో మాట్లాడినపుడు సన్న వడ్లకు, సేంద్రియ విధానంలో పండించిన సన్న వడ్లకు బాగా డిమాండ్ ఉండడం జరిగిందని చెప్పడం జరిగింది. మా ప్రభుత్వం ద్వారా అన్ని రైస్ మిల్లర్లకు న్యాయం జరిగేలా చూస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కదిరే రాములు, నందిమల్ల యాదయ్య, డి కృష్ణ, రాగి వేణు, దివాకర్, దేవన్న యాదవ్, రోహిత్, ప్రవీణ్‌రెడ్డి, దాసరాజుల భాస్కర్, వెంకటేశ్వర రెడ్డి, రామేశ్వర్ రెడ్డి గడ్డం వినోద్, అక్షయ్, నరసింహ, దిలీప్, ఆసిఫ్, గట్టు రాజు, చరణ్, రవి తదితరులు పాల్గొన్నారు.

రైస్ మిల్ అసోసియేషన్ సమావేశంలో మాట్లాడుతున్న జిల్లెల చిన్నారెడ్డి

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి..!!

భూత్పూర్,జూన్ 16,ప్రభాతవార్త : శనివారం రాత్రి జాతీయ రహదారి-44పై గుర్తుతెలియని వాహనం ఢీకొని భూత్పూ ర్ మండలంలోని తాటికొండ గ్రామానికి చెందిన వ్యక్తి మృతి చెందినట్లు భూత్పూర్ పోలీస్ ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం తాటికొండ గ్రామానికి చెందిన చిట్కరి నాగన్న(50) మేస్త్రీ పనిచేస్తు జీవనం సాగిస్తుండేవాడు. శనివారం రాత్రి అన్నాసాగర్‌కు సమీపంలో శేరుపల్లి(హెచ్) స్టేజి వద్ద తాటికొండ జాతీయ రహదారి-44స్టేజిపై రోడ్డుపై గుర్తుతెలియని వాహనం నాగన్నను ఢీకొనగా రొడ్డుపై పడిపోయిన నాగన్న తల మీదుగా గుర్తుతెలియని వాహనాలు వెళ్లడంతో నాగన్న తల పగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు.మృతుడి భార్య చిట్కరి వెంకటమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు.

పేకట స్థావరంపై పోలీసుల దాడి..

-16మంది అరెస్ట్ -1లక్షల 59 వేలు, 14 పోన్లు, 2 కార్లు, 6 బైక్‌లు స్వాధీనం

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 16 ప్రభాతవార్త:నాగర్‌కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలం వట్టెం శివారులో పేకాట స్థావరంపై నాగర్‌కర్నూల్ డీఎస్పీ శ్రీనివాసులు ఆదేశానుసారం పోలీసులు పక్క సమాచారంతో శనివారం సాయంత్రం మెరుపు దాడి చేసి 16 మంది పేకాటరాయుళ్లను అరెస్ట్ చేశారు. గుట్టుచప్పుడు కాకుండా పేకాట ఆడుతున్నారనే సమాచారాన్ని తెలుసుకున్న పోలీసులు దాడులు చేసి 16 మందిని అరెస్ట్ చేసినట్లు నాగర్‌కర్నూల్ డీఎస్పీ శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసాంఘీక కార్యకలాపాలకు ఎవరు పాల్పడిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ దాడుల్లో 16 మందిని అరెస్ట్ చేయడంతో పాటు వారి దగ్గర నుంచి రూ.1లక్షల 59వేల నగదు, 14ఫోన్లు, 2 కార్లు, 6 బైక్‌లు స్వాధీన ం చేసుకున్నామన్నారు. మరికొందరు పరారీలో ఉన్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు డీఎస్పీ శ్రీనివాసులు పేర్కొన్నారు.

టైక్వాండో మాస్టర్ బుద్ధారం రవికుమార్‌కి ఘనంగా సన్మానం

వనపర్తి ప్రతినిధి జూన్ 16 ప్రభాతవార్త : ఆదివారం నాడు ఘట్కేసర్‌లో జరిగిన తెలంగాణ రాష్ట్ర టైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లాకు చెందిన సీనియర్ మాస్టర్స్ వేసవికాలం ఉచిత టైక్వాండో మార్షల్ ఆర్ట్స్ సమ్మర్ క్యాంపు నిర్వహించినందున రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసులు తెలంగాణ సెక్రటరీ కురువ శ్రీహరి చేతుల మీదుగా వనపర్తికి జిల్లాకు చెందిన టైక్వాండో మాస్టర్స్ ను ఘనంగా సన్మానించి సర్టిఫికేట్స్‌ను అందజేశారు, ప్రభాకర్ మాస్టర్ మాట్లాడుతూ దినదినాభివృద్ధి గా వనపర్తి జిల్లాలో సమ్మర్ క్యాంపులను నిర్వహించుకుంటూ వనపర్తిని రాష్ట్రస్థాయిలో గుర్తించే విధంగా విద్యార్థులందరూ కృషి చేయాలని అన్నారు. ప్ర భాకర్ గౌడ్, మాస్టర్ స్టూడెంట్స్ బుద్ధారం రవికుమార్ మాస్టర్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంత పెద్ద సత్కారం నాకు లభించినందుకు, సీనియర్ కోచ్, ప్రభాకర్ గౌడ్కి , మాస్టర్ స్టూడెంట్స్ బుద్ధారం రవికుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

వెల్దండ, జూన్ 16 ప్రభాతవార్త:వెల్దండ మండలం తిమ్మినోనిపల్లి గ్రామానికి చెందిన సిరిగిరి కిష్టప్ప మృతి చెందారు. మృతుడి కుటుంబాన్ని బీఆర్ఎస్ పార్టీ నాయకులు గండికోట రాజు పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. మృతుడి కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ తరుపున అండగా ఉంటానని గండికోట రాజు హామీ ఇచ్చి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించారు. కార్యక్రమంలో రాంచందర్, శివ, శోభన్‌బాబు, రాంచందర్, గోవిందు తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఎల్ఓసీ చెక్కు అందజేత

వెల్దండ, జూన్ 16 ప్రభాతవార్త:పేద ప్రజలు అనారోగ్యానికి గురై మెరుగైన వైద్య సేవలు వినియోగించుకునేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ కొండత అని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.వెల్దండ మండలం తుంకిబండతాండకు చెందిన వడ్త్యవత్ గోపాల్‌కు ఎల్ఓసీ క్రింద మంజూరైన రూ.2,60లక్షల చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హైదరాబాద్‌లోని తన నివాసంలో అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కేశమల్ల కృష్ణ ప్రవీణ్‌నాయక్, అనిల్‌కుమార్, రాజునాయక్, రాజేష్, పంతునాయక్ తదితరులు ఉన్నారు.

పారా అథ్లెటిక్స్ క్రీడాకారుడికి ఆర్థికసాయం

మక్తల్, జూన్ 16 ప్రభాతవార్త:మక్తల్ నియోజకవర్గంలోని మాగనూరు మండలం కొల్పూరు గ్రామానికి చెందిన పారా అథ్లెటిక్స్ క్రీడాకారుడు ఎం.లింగప్ప ఇటీవల తన క్రీడా నైపుణ్యంతో రాష్ట్ర స్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచాడు. పుట్టకతోనే 2 చేతులు లేనప్పటికి క్రీడల్లో తనకు ఉన్న ఆసక్తి మేరకు ఏ మాత్రం మనోధైర్యం కోల్పోకుండా రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొని ఇప్పటికే అనేక పతకాలను సాధించాడు.ఈ మేరకు బీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్.జీ బాలకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో లింగప్పకు ఆదివారం ఆర్థిక సహాయం అందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఈ సందర్భంగా కోరారు.

ఇరువర్గాలపై కేసు నమోదు

రేవల్లి జూన్ 16 ప్రభాతవార్త : రేవల్లి గ్రామానికి మాదరమోని బాలయ్య ఇంటిపక్కల ఉన్న మాదరమోని బాలచంద్రయ్య తండ్రి బాలయ్య ఇంటి విషయంలో ఊరికే కలగజేసుకుంటున్నాడని శనివారం రోజు రాత్రి 11:30 గంటల సమయంలో మాదరమని బాలరాజు తన బండితో బాలచంద్రయ్య భార్యను బక్కమ్మను గుద్దాడని ఈ విషయంలో బాల చంద్రయ్య బాలరాజును కట్టేతో కొట్టడంతో బాలరాజుకు తలపై రక్త గాయం కావడంతో ఇరువురిపై కేసులు నమోదు చేయడమైందని ఎస్సై తిరుపతిరెడ్డి తెలిపారు.

వివాహిత అదృశ్యం..!!

భూత్పూర్,జూన్ 16,ప్రభాతవార్త : భూత్పూర్ గ్రామానికి చెందిన బేడ బుడగ జంగం వర్గానికి చెందిన కె లక్ష్మి అనే వివాహిత మహిళ గత రెండ్రోజులుగా కనిపించడంలేదని అదృశ్యమైన లక్ష్మి తమ్ముడు సిరిగిరి కృష్ణయ్య ఆవారం భూత్పూ ర్ పీఎస్‌లో ఫిర్యాదు చేశాడు.తన అక్క లక్ష్మి బావ వెంకటేష్‌లు బల్బుల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తుండేవారని, వీరికి ముగ్గురు సంతానమని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ నెల 15న లక్ష్మి ఇంట్లో ఎవరికీ చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లిపోయిందని కృష్ణయ్య పీఎస్‌లో ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు.కృష్ణయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసుగా నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు.

కరాటే బెల్టులు ప్రధానం చేసిన గోళి శ్రీనివాస్‌రెడ్డి

వెల్దండ, జూన్ 16 ప్రభాతవార్త:యుద్ధ విద్య కరాటే ప్రతి ఒక్కరి ఆత్మరక్షణ కోసం ఎంతో అవసరమని రాష్ట్ర పుడ్ కమిషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని కొట్ర గ్రామంలో కరాటే మాస్టర్ నీరటి కుమార్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన విద్యార్థులకు బెల్టుల ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పుడ్ కమిషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు బెల్టుల ప్రధానోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని, మాస్టర్ కుమార్ విద్యార్థులకు ఉచితంగా కరాటే శిక్షణ ఇవ్వడం ఎంతో అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కొట్ర గ్రామ సేవా సమితి అధ్యక్షులు పొనుగోటి రవీందర్‌రావు, పాత్రికేయులు తిర్మన్‌దాస్ నాగరాజుగౌడ్, ఆంజనేయులు, వెంకటయ్య, శివరాణి, సతీష్, సహదేవ్ ఉన్నారు.

విద్యార్థులకు బెల్టుల ప్రధానం చేస్తున్న రాష్ట్ర పుడ్ కమిషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డి

కాంగ్రెస్‌లోకి.. నడిగడ్డ ఎమ్మెల్యేలు..?

బీఆర్ఎస్ ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి

గద్వాల ,అలంపూర్ ఎమ్మెల్యేలు కృష్ణ మోహన్ రెడ్డి, విజయుడులు మహూర్తం ఫిక్స్ అయినట్లు జోరుగా ప్రచారం పార్టీ మారడం ఖాయ మంటున్న అయన అనుచరులు చక్రం తిప్పుతున్న మంత్రి జూపల్లి, మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి లు ఇంకా నిర్ణయం తీసుకోలేదంటున్నా ఎమ్మెల్యే

గద్వాల ప్రతినిధి జూన్ 16 ప్రభాతవార్త : నడిగడ్డ ప్రాంతమైన గద్వాల, అలంపూర్ ఎమ్మెల్యేలు కృష్ణ మోహన్, విజయుడు, ఇద్దరు ఎమ ఎమ్మెల్సీలు చల్లా వెంకట్ రామి రెడ్డి, నవీన్ కుమార్ రెడ్డి లు నలుగురు బీ ఆర్ఎస్ పార్టీకి రాజీనామా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతుంది. ఉమ్మడి మహబూబ్ నగరన జిల్లాలో గద్వాల. అలంపూర్ తాలుకాల్లో మాత్రమే బిఆర్ఎస్ ఎమ్మెల్యే లు గెలుపొందారు. ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ ను బలోపేతం చేసేందుకు సిఎం రేవంత్ మంత్రి జూపల్లి కృష్ణా రావు, మాజీ ఎంపీ జితేందర్ రెడ్డికి, ఎంపీ డాక్టర్ మల్లు రవికి బాధ్యతలు అప్పజెప్పినట్లు సమాచారం. తన నాయకత్వంలో పనిచేసేందుకు సమర్ధవంతమైన నాయకుల కోసం సీఎం రేవంత్ రెడ్డి రహస్యంగా సమాచార చేపటినలు ప్రచారం జరుగుతుందని. ఉమ్మడి జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నిక గెలుపులో గద్వాల ఎమ్మెల్యే బండ్ల క్రిష్ణ మోహన్ రెడ్డి పాత్ర కీలకంగా ఉన్న విషయం సిఎం కు తెలియడంతో అపరేషన్ ఆకర్శ్‌కు తెరలేసి నట్లు సమాచారం. జిల్లా పరిషత్ చైర్మన్ గా ఉన్న సరిత తిరుపతయ్య అసెంబ్లీ ఎన్నికల్లో గద్వాల కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఇది వరకే స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ముందే సిఎం రేవంత్ రెడ్డి గద్వాల ఎమ్మెల్యే బండ్ల క్రిష్ణ మోహన్ రెడ్డిని పార్టీలోకి ఆహ్వానించినట్లు ఎమ్మెల్యే అంటున్నారు. నడిగడ్డ బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ లో చేరడం దాదాపు ఖాయం అని ఉమ్మడి జిల్లాలో గుసగుసలు వినిపించడం మొదలైనది. ఆ తర్వాత సిఎం సొంత జిల్లా మహబూబ్ నగర్ లో ఎంపీ స్థానం బిజెపి కైవసం కావడం, నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గంలోని గద్వాలల్లో కాంగ్రెస్ పార్టీకి రెండో స్థానం దక్కడం లాంటి వరుస సంఘటనలతో సీఎం రేవంత్ రెడ్డి మరోసారి బండ్ల క్రిష్ణ మోహన్ రెడ్డిని పార్టీలోకి ఆహ్వానించినట్టు విశ్వసనీయ సమాచారం. గద్వాల నియోజకవర్గంలోనీ పలు మండలాల సీనియర్ నాయకులు, కార్యకర్తలు పార్టీ మారాలని ఇదివరకే ఎమ్మెల్యేలకు వినతులు చేసినట్టు గద్వాల లో జోరుగా ప్రచారం జరుగుతుంది. నియోజవర్గంలో మాత్రం ఎమ్మెల్యే బండ్ల క్రిష్ణ మోహన్ రెడ్డి పార్టీ మారతారన్న సమాచారం గుప్పుమంటున్నది. కానీ పార్టీ మారడం లేదా మరి కోంత కాలం వేచి చూసే దోరణిలో ఉన్నారా అనే విషయం మాత్రం త్వరలోనే తెలియనుంది. ఇదంతా గమనిస్తున్న గద్వాల ఎమ్మెల్యే బండ్ల క్రిష్ణ మోహన్ రెడ్డి మాత్రం కార్యకర్తలను, నాయకులను కాపాడుకుంటూనే తన రాజకీయ భవిష్యత్ కు దోహదం చేసే అంశాలను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటారా? లేదా ? అనే అంశం మాత్రం ఎమ్మెల్యే స్పందిస్తే తప్ప వీటన్నిటికీ సమాధానం దొరికే అవకాశం ఉండదని గద్వాల నియోజకవర్గ రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

పార్టీలో రమ్మని ఒత్తిడి నిజమే ఎమ్మెల్యే

కాంగ్రెస్‌లో చేరమని ఆ పార్టీ మంత్రి జూపల్లి కృష్ణారావుతో మరి కొంత మంది ముఖ్య నాయకులు అడుగుతున్నారని అది వాస్తవం అని ఎమ్మెల్యే కృష్ణ మోహన్‌రెడ్డి తెలిపారు.అదే విధంగా గద్వాల తాలుకాలోని జడ్పిటిసిలు, ఎంపీపీ, కౌన్సిలర్‌లు, మాజీ సర్పంచ్ లు, ఇతర ముఖ్య నాయకులు, హితులు, సన్నిహితులు కూడా అధికార పార్టీలో చేరాలని ఒత్తిడి తెస్తున్నారని ఎమ్మెల్యే అంటు న్నారు.కానీ మాజీ సీఎం కేసిఆర్, మాజీ మంత్రులు హరీష్‌రావు, కేటిఆర్ లన వదిలి వెళ్ళడానికి మనస్సు ఒప్పడం లేదని ఆయన తన సన్నిహితుల వద్ద అన్నట్లు సమాచారం. అదే విధంగా కుటుంబ సభ్యులు కూడా బీఆర్ఎస్ లోనే ఉందామని కష్టకాలంలో పార్టీకి అండగా ఉండాలని అంటున్నట్లు సమాచారం. మొత్తం మీద ఈ నెల చివరి కల్ల నడిగడ్డ బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ లో చేరుతారా, లేదా అన్నది తేలనున్నది.

నూతన కలెక్టర్‌కు శుభాకాంక్షల వెల్లువ..

- కలెక్టర్ విజయేంద్ర బోయిని కలిసిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

కలెక్టర్‌కు బొకే అందజేస్తున్న చైర్మన్ ఆనంద్‌గౌడ్, చిత్రంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

కలెక్టర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, చిత్రంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్

మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 16, ప్రభాతవార్త: మహబూబ్‌నగర్ నూతన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన విజయేంద్ర బోయిని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డితోపాటు ఇతర జిల్లా అధికారులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కలెక్టర్ విజయేంద్ర బోయికి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చైర్మన్ కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అంశాలపై చర్చించారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్ ఉన్నారు.

త్వరలో పాఠశాలలను సందర్శిస్తా..

– కలెక్టర్ విజయేంద్ర బోయి

త్వరలోనే జిల్లాలోని పాఠశాలలను సందర్శిస్తానని కలెక్టర్ విజయేంద్ర బోయి డీఈవోకు తెలిపారు. నూతన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ఆమెకు బొకే అందజేసి బుద్ధుడి ప్రతిమ అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా సుమారు 45నిమిషాల పాటు కలెక్టర్ డీఈవోతో చర్చించారు. జిల్లా పరిషత్, ప్రభుత్వ మోడల్ బేసిక్,కేజీబీవీలపై పూర్తి విషయాలు తెలుసుకున్నారు. అదేవిధంగా అమ్మ ఆదర్శ పాఠశాలల కార్యక్రమాలు, జిల్లాలోని పాఠశాలల స్థితిగతులపై చర్చించారు. ఎన్నికల్లో ఉపాధ్యాయుల విధుల నిర్వహణ తదితర అంశాలపై ఆరా తీశారు. డీఈవో వెంట ఏఎంవో దుంకుడు శ్రీనివాస్ ఉన్నారు.

కలెక్టర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, చిత్రంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్

విద్యార్థినులు కష్టపడి చదవాలి ..

తాము ఎంచుకున్న వృత్తి పాటు లైఫ్ స్కిల్స్ నేర్చుకోవాలి

కస్తూరిబా బాలికా విద్యాలయం (మైనార్టీ)సందర్శించిన జిల్లా కలెక్టర్ బి.విజయేందిర

మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 16 ప్రభాతవార్త : విద్యార్థినిలు కష్టపడి చదవాలని, కష్టపడి చదివితేనే ఉన్నత విద్య నభ్యసించి ఆసక్తి ఉన్న రంగం లో జీవితం లో స్థిరపడతారని జిల్లా కలెక్టర్ బి. విజయేందిర అన్నారు. మహబూబ్ నగర్ పట్టణం యెనుగొండ లోని కస్తూర్బా గంధీ బాలికా విద్యాలయం (మైనార్టీ బాలికలు), కె.జి.బి.వి. మహబూబ్‌నగర్ అర్బన్ జూనియర్ కళాశాల ను జిల్లా కలెక్టర్ బి. విజయేందిర ఆదివారం సందర్శించారు. జిల్లా కలెక్టర్ కె.జి.బి.వి మహబూబ్ నగర్ అర్బన్ జూనియర్ కళాశాలను సందర్శించారు. కళాశాలలో విద్యార్థినిలు సంఖ్య, ప్రస్తుతం అడ్మిషన్ ల గురించి, పరీక్షలలో ఫలితాలు గురించి స్పెషల్ ఆఫీసర్ ను అడిగి తెలుసుకున్నారు. మొదటి, రెండవ సంవత్సరం కలిపి 160 సీట్లకు గాను 80 మంది ఉన్నారని, మొదటి సంవత్సరంలో అడ్మిషన్‌లు జరుగుతున్నట్లు తెలిపారు. కళాశాలలో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతున్న ఎంపిసి,బైపిసి తరగతి గదులను సందర్శించి విద్యార్థినిలతో జిల్లా కలెక్టర్ సంభాషించారు.మొదటి సంవత్సరంలో సాధించిన మార్కులు, విద్యార్థినిలు తాము భవిష్యత్తులో ఏమి కావాలనుకుంటున్నారు అని అడిగారు. పలువురు విద్యార్థినిలు ఐఏఎస్, ఐపిఎస్ , బ్యాంకింగ్ , సాఫ్ట్ వేర్, లేక్చరర్ తదితర ఉద్యోగాల్లో స్థిరపడాలని చదువుతున్నట్లు తెలిపారు. కష్టపడి చదివితే నే తాము ఎంపిక చేసుకున్న వృత్తి, ఉద్యోగంలో బాగా స్థిరపడవచ్చని, జీవితంలో ఎవ్వరిపై ఆధారపడకుండా తమ కాళ్లపై తాము ఆర్థికంగా స్వతంత్రంగా నిలబడాలన్నారు. చదువుతో పాటు లైఫ్ స్కిల్స్ ఆత్మరక్షణ, కంప్యూటర్ బేసిక్స్, టైపింగ్, డ్రైవింగ్ లాంటి నైపుణ్యాలు కలిగి ఉండాలని అన్నారు. తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, బలవ ర్ధకమైన పోషక ఆహారం తీసుకోవాలని అన్నారు. కళాశాల ఆవరణలో విద్యార్థినిలు ఆటలు ఆడుకునే విధంగా పరిశుభ్రం చేయాలని అన్నారు. పక్కనే ఉన్న కెజిబివి మైనార్టీ బాలికలు ను సందర్శించి 10వ తరగతి విద్యార్థినిలతో మాట్లాడారు. బాగా చదివి నూరు శాతం ఫలితాలు సాదించాలని కోరారు. అనంతరం వంట గదిని పరిశీలించి ఆహారం మెనూ గురించి అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా విద్యా శాఖ అధికారి రవీందర్, కెజిబివి స్పెషల్ ఆఫీసర్ శంకరమ్మ, అకాడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

విద్యార్థినిలతో మాట్లాడుతున్న కలెక్టర్ విజయేందిర

వంట గదిని పరిశీలిస్తున్న కలెక్టర్ విజయేందిర

ముస్లిం కుటుంబాలకు బక్రీద్ కేట్ల పంపిణీ

మక్తల్, జూన్ 16 ప్రభాతవార్త:బక్రీద్ పర్వదినం సందర్భంగా మక్తల్ పట్టణంలోని దాదాపు 101 నిరుపేద ముస్లిం కుటుంబాలకు కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపీటీసీ కోళ్ల వెంకటేష్ తన సొంత ఖర్చుతో బక్రీద్ కిట్లను ఆదివారం ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలైన ముస్లిం కుటుంబాలు కూడా బక్రీద్ పండుగను సుఖ సంతోషాలతో నిర్వహించుకోవాలనే అకాంక్షతో తన వంతు సహాయంగా బక్రీద్ కిట్లను అందించారు. భవిష్యత్తులోనూ పేద ప్రజలకు తన వంతు సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రహీం పటేల్, సర్ఫరాజ్, రజాక్ సాబ్ తదితరులు ఉన్నారు.

బక్రీద్‌కిట్లు పంపిణీ చేస్తున్న మాజీ ఎంపీటీసీ కోళ్ల వెంకటేష్

ఈద్-ఉల్-అజహా నమాజ్‌కు ఈద్గాల ఏర్పాట్లు

బక్రీద్ ప్రత్యేక నమాజ్‌కు ఈద్గాలను సిద్ధం చేస్తున్న దృశ్యం

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 16 ప్రభాతవార్త: బక్రీద్ ప్రత్యేక నమాజ్ ఈద్-ఉల్-అజహా కోసం ఏర్పాట్లు పూర్తయ్యాయి. నాగర్‌కర్నూల్ జిల్లాలోని అన్ని ఈద్గాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహిస్తున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని శ్రీపురం రోడ్డు వద్ద ఈద్గాను మున్సిపాలిటి ఆధ్వర్యంలో ఈద్గాకు కలర్స్ వేసి నమాజ్‌కు ఏర్పాట్లు పూర్తి చేశారు. అదే విధంగా వర్షం వస్తే ఇబ్బందులు కలుగకుండా చిప్స్‌తో కూడిన డస్టును నేలపై పరుస్తున్నారు. ఉదయం 9 గంటలకు నాగర్‌కర్నూల్ ఈద్గాలో ఈద్-ఉల్-అజహా ప్రత్యేక నమాజ్‌కు ఏర్పాట్లు పూర్తి చేయడంతో పాటు ఒక వేళం వర్షం వస్తే బక్రీద్ నమాజ్‌ను మస్జీద్‌లలో చదవడానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసినట్లు ఆయా మసీద్‌ల అధ్య క్షులు తెలిపారు.

ఎమ్మెల్యే చొరవతో ఏర్పాటు చేసిన బోరు మోటార్ ప్రారంభం

బోరు మోటార్‌ను ప్రారంభిస్తున్న నాయకులు

కల్వకుర్తి, జూన్ 16 ప్రభాతవార్త:వారకొండ మండలంలోని వంకరరాయి తండాలో ప్రజల దాహర్తిని తీర్చడానికి అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ చొరవతో ఏర్పాటు చేసిన బోరును ఆదివారం మండల అధ్యక్షులు బాల్‌రాం కార్యకర్తలతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా పక్షపాతి అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. తండా వాసుల దాహర్తిని తీర్చడానికి అడిగిన వెంటనే ప్రత్యేక చొరవ తీసుకొని బోరు వేయించినందుకు ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో శిర్సనగండ్ల మాజీ ఎంపీటీసీ నరసింహరెడ్డి, సందీప్‌రెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.



చిన్నంగి వెంకటేశంను సన్మానిస్తున్న కావలి గణేష్ తదితరులు

నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఫిషరీస్ కో-ఆపరేటివ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్‌గా చిన్నంగి వెంకటేశంముదిరాజ్

దుండిగల్, జూన్ 16 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ గ్రామానికి చెందిన చిన్నంగి వెంకటేశంముదిరాజ్ నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ పిషరీస్ కో-ఆపరేటివ్ వెల్ఫేర్ కమిటి చైర్మన్‌గా నియమితులయ్యారు. ఈమేరకు మండల సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ కావలి గణేష్ ఆదివారం వెంకటేశం నివాసానికి వెళ్ళి మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా గణేష్ మాట్లాడుతూ మత్స్యకార కుటుంబాల అభ్యున్నతి కోసం విశేష కృషి చేస్తున్న వెంకటేశం మరిన్ని ఉన్నతస్థానాలను అందుకోవాలని అభిలషించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బండారి మహేష్, నాయకులు ఆకుల ప్రేమ్‌కుమార్, దొంతి మహేశ్‌ముదిరాజ్, మైలారం యాదగిరి, ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

పుస్తకాలు పంపిణీ చేస్తున్న వి.హనుమంతరావు

హైదరాబాద్, జూన్ 16, ప్రభాతవార్త: విద్యార్థులు చురుగ్గా ఉంటూ సృజనాత్మకతతో ఆలోచించాలని పీసీసీ మాజీ అధ్యక్షుడు, ఎంపీ వి.హనుమంతరావు అన్నారు. ఆదివారం ఆయన జన్మదిన సందర్భంగా పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు పుస్తకాలు పంచిపెట్టారు. బాగ్‌అంబర్‌పేటలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా భారీగా తరలి వచ్చిన వివిధ జిల్లాల పార్టీ నాయకులు, విహెచ్ ఆత్మీయ సన్నిహితులు, అభిమానులు, ఎందరో పాఠశాల విద్యార్థులు ఆయనకి శుభాకాంక్షలు తెలిపారు. వి.హనుమంతరావు కేక్ కట్ చేసి విద్యార్థులకు తినిపించారు. అనంతరం టీపీసీసీ కార్యదర్శి శంభుల శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యం లో, కార్యక్రమంలో పాల్గొన్న వివిధ స్కూల్ విద్యార్థులకు నోట్ పుస్తకాలను, స్టేషనరీ సామగ్రినీ పంచివారు విద్యలో మరింతగా రాణించాలని ఆకాంక్షించారు.

కురుమ సంఘం అభివృద్ధికి సభ్యులు చొరవచూపాలి

మాట్లాడుతున్న కురుమ సంఘం సభ్యులు

అత్తాపూర్ జూన్16,ప్రభాతవార్త : బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కురుమ సంఘం సమావేశం ఆదివారం సంధ్యానగర్ కాలనీలో నిర్వహించారు.సమావేశంలో సంఘం అధ్యక్షుడు తాండ్ర రమేష్‌కురుమ మాట్లాడుతూ... సంఘంలోని సభ్యులంతా సంఘం అభివృద్ధికి మరింత చొరవ చూపాలని కోరారు. బండ్లగూడ కార్పొరేషన్ పరిధిలోని కురుమ కులస్తుల అందరిని సంఘంలో సభ్యులుగా చేర్చాలనని కోరారు.సంఘం ఆధ్వర్యంలో చేపటేన్న ప్రతికార్యక్రమానికి విధిగా హాజరు కావాలన్నారు.ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ మాట్లాడుతూ...జూలై నెల నుండి ప్రతినెల సంఘం సమావేశాన్ని నిర్వహించనున్నటున్న తెలిపారు.ప్రతినెల సంఘం సభ్యులు ఈ సమావేశాలకు హాజరు కావాలన్నారు.ఈ సమావేశంలో ఉపాధ్యక్షుడు మల్లేష్ కురుమ,కార్యదర్శి బాబురావు కురుమ,ఆర్గనైజింగ్ సెక్రటరీ సత్యనారాయణ కురుమ, సభ్యులు జగదీష్ కురుమ, కృష్ణయ్య కురుమ పాల్గొన్నారు.

ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకలు

పేట్ బషీరాబాద్, జూన్ 16, ప్రభాతవార్త : వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ ప్రథమ వార్షికోతవం సందర్భంగా ఆలయ కమిటీ వారి ఆహ్వానం మేరకు రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం ప్రతాప్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో శ్రీ విరాట్ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు బ్రహ్మయ్య చారి, ముఖ్య సలహాదారులు బాలరాజ్‌చారి, సలహాదారులు జ్ఞానేశ్వర్, ప్రధాన కార్యదర్శి సుభాష్ చారి, ఉపాధ్యక్షులు రమేష్‌చారి, వీరేశంచారి, సంయుక్త కార్యదర్శి నారాయణచారి, కోశాధికారి ఆంజనేయులుచారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బిజిలి కృష్ణ, గార శ్రీనివాస్, చంద్రశేఖర్‌రెడ్డి, భరత్ పాల్గొన్నారు.

బక్రీద్ వేడుకలకు ఇతర రాష్ట్రాల నుంచి మేకలు

కంటోన్మెంట్,జూన్ 16 ప్రభాతవార్త: బక్రీద్ పండుగను పురస్కరించుకొని ఆదివారం బోయిన్‌పల్లి పెన్ష్‌లైన్ ప్రాంతానికి చెందిన ముస్లిం మైనార్టీలు కర్నాటక, పంజాబ్, మహారాష్ట్ర, అజ్మీర్, గుంటూరు ప్రాంతాల నుంచి తీసుకు వచి ్చన పోటేళ్లను కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నేతలు ఎషకీబ్, షరీఫ్, ఎం.ఏ.ఖయుం తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి కవి జల్ది విద్యాధరరావు

చిక్కడపల్లి, జూన్ 16 ప్రభాతవార్త: రచయిత జల్ది విద్యాధరరావు రచనలు గోదావరి నదీ పరవళ్ళుతొక్కుతున్నట్లు ఉండడంతో పాటు పదాల పొందిక ఎంతో అద్భుతంగా ఉంటుందని ప్రముఖ కవులు, సాహితీవేత్త, రచయిత్రులు అభిప్రాయపడ్డారు. విమల సాహితీ సమితి ఆధ్వర్యంలో ఆదివారం ఆర్టిసి క్రాస్‌రోడ్స్‌లోని సిటీ కల్చరల్ సెంటర్‌లో ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ జల్ది విధ్యాధరరావు రచించిన అంతరంగపు భాష, తోటమాలి మాలిమి రెండు పుస్తకాలు ఆంగ్ల అనువాదకులు కె.రవీంద్రాచారి రచించిన ఆంగ్ల అనువాద పుస్తకాలు 'వాయిస్ ఆఫ్ సోల్, ది గార్డెనర్స్ లౌ' ఆవిష్కరణ సభ ప్రముఖ కవి, విమర్శకులు, నవ్యాంధ్ర రచయితల సంఘం అధ్యక్షుడు కళారత్న డాక్టర్ బిక్కి కృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ప్రముఖ హిందీ అనువాధకులు, కవి ప్రొఫెసర్ జివి.రత్నాకర్, ప్రముఖ రచయిత్రి, కుసుమ ధర్మన్న ఫౌండేషన్ అధ్యక్షురాలు రాధా కుసుమ మాట్లాడారు. జల్ది విధ్యాధరరావు రచనల్లో ప్రేమతత్వం తొణికిసలాడుతుంటుందని, ముఖ్యంగా అర్థవంతంగా రచనలు ఉంటాయన్నారు. ప్రముఖ కవయిత్రి, సమీక్షకురాలు విమలసాహితీ సహ సంపాదకులు మంజుల సూర్య, ప్రముఖకవులు కె.శ్రీనివాస్‌గౌడ్, సిరికొండ నరసింహ రాజు పాల్గొనగా పుస్తకాలను ప్రముఖ ఆంగ్ల కవయిత్రి కొల్లా కృష్ణ మాధవి సమీక్షించారు. కార్యక్రమానికి ముందు 'ఐచ్చికం' అంశంపై కవిసమ్మేళనం జరిగింది.

గ్రంథాలను ఆవిష్కరిస్తున్న కృష్ణ, రాధాకుసుమ, రత్నాకర్ తదితరులు

ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలి

మల్కాజిగిరి, జూన్ 16 ప్రభాతవార్త : మల్కాజ్‌గిరి ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఓల్డ్ మల్కాజ్‌గిరిలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో - కన్వీనర్, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త హాజరయ్యారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలి అన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియపారు. వైశ్యుల ఎన్నో సంవత్సరాల కల అయిన ఆర్య వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రబుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలు నిరుపేద వైశ్యులకు అందే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నామినేటెడ్ పదవులను ఆర్యవైశ్యులకు అందే విధంగా కృషి చేస్తానని, దేశ వ్యాప్తంగా 17 కోట్ల మంది వైశ్యులను ఏకం చేయడమే అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ లక్ష్యం అని అన్నారు. అధ్యక్షుడిగా పాత శ్రీనివాస్ గుప్త, కార్యదర్శిగా అలంపల్లి సురేష్‌గుప్త, కోశాధికారి బివిఎస్ గుప్త, మహిళ విభాగం అధ్యక్షురాలుగా గీతరాణి, కార్యదర్శిగా ఉమా మహేశ్వరి కోశాధికారిగా శారదలచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్‌గిరి కార్పొరేటర్ శ్రవణ్‌కుమార్, మాజీ కార్పొరేటర్ జగదీశ్‌గౌడ్, బీజేపీ నాయకులు ప్రభుగుప్త, ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షుడు చంద నాగభూషణంగుప్త, జిల్లా అధ్యక్షుడు ప్రకాశ్‌గుప్త, ఐవిఎఫ్ తెలంగాణ కార్యదర్శి పబ్బ చంద్రశేఖరగుప్త, మండల అధ్యక్షుడు అశోక్‌కుమార్‌గుప్త, శ్రీనివాస్‌గుప్త, సాయిబాబాగుప్త తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ సభ్యులతో ఉప్పల శ్రీనివాస్‌గుప్త తదితరులు

ఘనంగా రామోజీరావు సంస్మరణసభ

హైదరాబాద్, జూన్ 16, ప్రభాతవార్త: జీవితంలో విజయం సాధించిన ప్రముఖులు తాము వెళ్తూ తమ ఉనికిని వదిలేసి వెళ్తారని, ఆ స్ఫూర్తితో మరింత మంది విజయశిఖరాలకు ఎదుగుతారని, అందులో తాము కూడా ఉన్నందుకు గర్వపడుతున్నామని ప్రముఖ పత్రికా సంపాదకులు అభివర్ణించారు.సోమాజిగూడలోని ప్రెస్‌క్లబ్‌లో ఈనాడు గ్రూపు అధినేత స్వర్గీయ రామోజీరావుకు అక్షరాంజలి పేరుతో జరిగిన సంతాప కార్యక్రమం లో పలువురు పాత్రికేయులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రముఖ సీనియర్ జర్నలిస్టులు, ప్రెస్‌క్లబ్ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి మాటాడుతూ తెలుగు పత్రికకు జాతీయ స్థాయి గుర్తింపు కల్పించిన రామోజీరావు, లక్ష్యసాధనకోసం ఎంతైనా కష్టపడతారన్నారు. రామోజీరావు తెలుగు జర్నలిజానికి దేశ విదేశాల్లో ఎంతో పేరు రావడానికి విశేష కృషి చేశారన్నారు. ఉన్నతమైన వ్యక్తిత్వంగల ఆయన, లోతైన అవగాహన తెచ్చుకున్న తరువాతే, పత్రికా రంగంలోకి అడుగుపెట్టి సుధీర్ఘ విజయ ప్రయాణం చేశారన్నారు. ఆయన ఉనికి మరింత మందికి ఆదర్శంగా నిలిచిందని, ఆయనను స్ఫూర్తిగా తీసుకుని ఎదిగిన వారు, ఎదుగుతున్న వారు ఎంతో మంది ఉన్నారని పేర్కొన్నారు. ప్రముఖ కార్టూనిస్ట్ శ్రీధర్ మాట్లాడుతూ కాలం మారుతున్న తరుణంలో, యువతరం చేసే కొత్త ఆలోచనలపై రామోజీవావుకు ఎనలేని విశ్వాసమని తెలిపారు. సృజనాత్మకతతో కూడిన ఆలోచనలను, కళాకారులను ఆయన ఎంతగానో ఆదరించి అండగా నిలబడే వారని వ్యాఖ్యానించారు. ఈనాడు ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ ఎం.నాగేశ్వరరావు మాట్లాడుతూ, రామోజీ రావు నుంచి ఏదైనా నేర్చుకోవచ్చు గానీ ఆయన సాహస ప్రవృత్తిని మాత్రం ఎవ్వరూ నేర్చుకోలేరన్నారు. ఒక తెలుగు దిన పత్రికను ఆయన 46ఏళ్ళ పాటు విజయవంతంగా నడపడం ఆయన విజయాల్లో మైలురాయిగా అభివర్ణించారు. 39 సంవత్సరాల పాటు ఆయనతో చేసిన ప్రయాణాన్ని గుర్తు చేసుకున్నారు.

ఈనాడు తెలంగాణ ఎడిటర్ డీఎన్ ప్రసాద్ మాట్లాడుతూ, రామోజీరావు ప్రతీ వ్యాపా రాన్నీ ప్రజలకు ఉపయోగపడేలా తీర్చిదిద్దారన్నారు. నిరంతరం చదువుతూ కనిపించే ఆయన, ఏదైనా వ్యాపారానికి సంబంధించిన ఆలోచనని తన డైరీలో రాసిపెట్టుకుని, అనుకున్న సమయానికి పక్కా ప్రణాళికతో అమలు చేసేవారని తెలిపారు. తాను ఈనాడులో రిపోర్టర్‌గాచేరి అడ్మినిస్ట్రేషన్‌కు వెళ్లడంతో రామోజీరావును కలిసే అవకాశం ఎక్కువ సార్లు వచ్చిందని, ఆయన ఆలోచనలు నిరంతరం వ్యత్యాసంగా, చాలా కొత్తగా అనిపించేవని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సంపాదకులు కె.రామచంద్ర మూర్తి, నమస్తే తెలంగాణ సంపాదకుడు కృష్ణమూర్తి, ప్రెస్ అకాడమీ మాజీ అధ్యక్షుడు అల్లం నారాయణ తదితరులు పాల్గొని మాట్లాడారు. అంతకుముందు రామోజీరావు చిత్రపటానికి పలువురు పూలమాలలు అర్పించి ఘనంగా నివాళులర్పించారు.

రామోజీరావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీనియర్ పాత్రికేయులు

వల్లీశ్వర్ దంపతులను సన్మానిస్తున్న రమణాచారి తదితరులు

మనిషిని స్మరించుకోవడమే ఆయనకిచ్చే ఘననివాళి

విశ్రాంత ఐఎఎస్ అధికారి రమణాచారి

రవీంద్రభారతి, జూన్ 16 ప్రభాతవార్త : మనిషి బతికున్నప్పుడు ఆహాఓహో అంటూ భజన చేయడం కాదు, లేనప్పుడు కూడా ఆయన మంచి గుణగణాలను పొగుడుతూ గుర్తుంచుకొంటే ఆ వ్యక్తికిచ్చే నిజమైన ఘననివాళి అని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి అన్నారు. తల్లిదండ్రులే కనిపించే దైవం, వారిని గౌరవించడం మన సంస్కృతికి విరుద్ధంగా బతికున్న వారిని వృద్ధ ఆనాథాశ్రమాలకు అప్పజెప్పుతున్న ఈతరానికి 77ఏళ్ల ద్వానాశాస్త్రిని నేటికీ తలచుకోవడం, ఆయన కుమారుడు ద్వాదశి శశికాంత్ స్మరించుకొంటూ స్మారక పురస్కారం ఏర్పాటు చేయడం హర్షదాయకం, యువతకు స్ఫూర్తిదాయకమని ద్వానాశాస్త్రిని తలచుకొంటూ ఘననివవాళులర్పించారు. కిన్నెర ఆర్ట్ థియేటర్స్, ద్వానా సాహితీ కుటీరం సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖకవి డా. ఏనుగు నరసింహారెడ్డి సభాధ్యక్షతన జరిగిన సాహిత్య సవ్యసాచి, విమర్శన కళాప్రవీణ డా. ద్వానాశాస్త్రి 77వ జయంతి సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు,విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి విశిష్ట అతిథులు బైస దేవదాసు, శంకర నారాయణ, ద్వానాశాస్త్రి కుమారుడు ద్వాదశి శశికాంత్, మద్దాళి రఘురామ్ తదితరులతో కలిసి ప్రముఖ రచయిత, సంపాదకుడు జి.వల్లీశ్వర్ దంపతులను ఘనంగా సత్కరించి కిన్నెర-ద్వానాశాస్త్రి స్మారక పురస్కారం బహూకరించి అభినందించారు.

రాష్ట్ర బ్రాహ్మణ పరిషత్తు పాలకవర్గాన్ని నియమించాలి

బిజెపి ఎండోమెంట్ విభాగ కార్యవర్గ సభ్యుడు సుదర్శన్‌ప్రసాద్ తివారీ

నాంపల్లి, జూన్ 16 ప్రభాతవార్త : రాష్ట్రంలో బ్రాహ్మణుల బహుళ ప్రయోజనాల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు పాలకవర్గాన్ని వెంటనే నియమించాలని తెలంగాణ రాష్ట్ర బిజెపి ఎండోమెంట్ విభాగం కార్యవర్గ సభ్యుడు సుదర్శన్ ప్రసాద్ తివారీ డిమాండ్ చేశారు. 10రోజుల గడువులో నియమించాలని, లేనిపక్షంలో లక్షమంది బ్రాహ్మణులతో రాష్ట్ర అసెంబ్లీని ముట్టడిస్తామని, దీనికి రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ దిశగా బ్రాహ్మణ వర్గాలన్నీ సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. బ్రాహ్మణుల ఆర్థిక వెసులుబాటు, పురోగతి, సంక్షేమానికి వివిధ పథకాల అమలు కోసం బ్రాహ్మణ పరిషత్తుకు తగినన్ని నిధులు ప్రకటించాలని కోరారు. అలాగే రాష్ట్ర దేవాదాయశాఖ ఆధీనంలో ఉన్న ఆలయాల పరిస్థితి అధ్వానంగా ఉందని, శిథిలావస్థకు చేరుకుంటున్నాయని, అర్చకులకు నెలనెలా సక్రమంగా జీతాలు చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ ఆయా ఆలయాల మరమ్మత్తులు, పునరుద్ధరణకు ప్రభుత్వం వెంటనే తగునిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ వారి ఆగ్రహానికి లోనుకావద్దని హితవుపలికారు.

యువకుడి ఆత్మహత్య

ముషీరాబాద్, జూన్ 16, ప్రభాతవార్త: ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఒక యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన గాంధీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. గాంధీనగర్ సీఐ డి.రాజు తెలిపిన వివరాల ప్రకారం బన్సీలాల్‌పేటలో ఏ.సుబ్రహ్మణ్యం(18) తన తల్లి సాలుబాయితో కలసి నివసిస్తున్నాడు. శనివారం రాత్రి తన సోదరుని ఇంటికి వెళ్లటంతో ఇంట్లో సుబ్రహ్మణ్యం ఒంటరిగా ఉన్నాడు. ఈ క్రమంలో సాలుబాయి తన కొడుకు అన్నం తిన్నాడో లేదో చూసిరమ్మని సోదరుని కొడుకు అయిన విఘ్నేష్‌ను పంపింది. విఘ్నేష్ ఇంటికి వచ్చి తలుపు కొట్టగా సుబ్రహ్మణ్యం తలుపుతీయలేదు. విఘ్నేష్ తలుపు సందులోనుండి చూడగా లోపల సుబ్రహ్మణ్యం చీరతో ఫానుకు ఉరి వేసుకుని కనిపించాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు ఆత్మహత్యకు గల కారణాలపై దర్యాప్తు ప్రారంభించినట్లు సీఐ తెలిపారు.

మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డినికలిసిన కొలన్ హన్మంత్‌రెడ్డి

చెరువులను, కుంటలను కాపాడండి..

నిజాంపేట్, జూన్ 16, ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఉన్న చెరువులు, కుంటలు గత ప్రభుత్వ హయాంలో అన్యాక్రాంతానికి గుంయ్యాయని, వాటిని కబ్జాదారుల నుంచి కాపాడి భూ ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కొలన్ హన్మంత్‌రెడ్డి నీటిపారుదల పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డికి ఆదివారం విన్నవించారు. ఈ మేరకు ఆయన నియోజకవర్గంలో కబ్జాకు గురైన, గురవుతున్న చెరువులు, కుంటల నివేదికను అందజేశారు. ఇప్పటికే నియోజకవర్గంలో పలు చెరువులు రూపుకోల్పోయి కబ్జాకు గురయ్యాయని ఈ సందర్భంగా ఆయన ఆందోళ వ్యక్తం చేశారు. కార్యక్రమంలో 126 డివిజన్ అధ్యక్షులు గణేష్, జితేందర్ పాల్గొన్నారు.

అనాథపిల్లలకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ

తార్నాక, జూన్ 16 ప్రభాతవార్త : డిఎఫ్ఎన్ఎస్ ఆధ్వర్యంలో శాంతి నగర్‌లోని క్యాప్ బౌల్ ఆర్గనైజేషన్ అనాథాశ్రమంలోని అనాథ పిల్లలకు ఉచితంగా స్టేషనరీ, పుస్తకాలు, పెన్నులను పంపిణీచేశారు.అనంతరం పిల్లల కు నాణ్యమైన భోజనం అందజేశారు. ఈ సందర్భంగా డిఎఫ్ ఎన్ఎస్ సంస్థ ప్రతినిధి దీపక్ వర్మ మాట్లాడుతూ తామ అందరం వివిద సంస్థల్లో ఉద్యోగాలు చేస్తూ జీతంలో ప్రతినెల కొంతమేర పోగుచేసుకొని ఇలాంటి సేవా కార్యక్రమాలకు ఖర్చుచేస్తుంటామని చెప్పారు. అనంతరం క్యాప్ బౌల్ సంస్థ అధ్యక్షులు జి.విక్టర్ సామ్, జి.సునిత మాట్లాడుతూ సేవలందించేందుకు ముందుకువచ్చిన వారందరికి కృతజ్ఞతలన్నారు. అనాథపిల్లలకు సేవందించాలని ఇలాంటి సేవలను నగర వ్యాప్తంగా చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో దీపక్‌వర్మ, నజీబ్, నర్సింగ్, శేఖర్, బాలకృష్ణ, శివకుమార్, నాగరాజు, దత్తు, అర్షద్, రియాజ్, విక్రమ్, ఎల్లారెడ్డితో పాటు స్థానిక బిజేపీ జిల్లా నాయకులు శ్రీనివాసచారి పాల్గొన్నారు.

బిసిల రిజర్వేషన్ల పెంపునకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది

టిపిసిపి ఓబిసి సెల్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ గొంటి విక్రమ్‌యాదవ్

సైఫాబాద్, జూన్ 16 ప్రభాతవార్త: బిసిల కులగణనకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్‌ల పెంపునకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్న విషయాన్ని బిఆర్ఎస్ ప్రేరేపిత బిసి నాయకులు గుర్తించాలని టి-పిసిపి ఓబిసి సేల్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ గొంటి విక్రమ్‌యాదవ్ సూచించారు. కాంగ్రెస్ పార్టీ బిసిలకు ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యమ ంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం బిసిల కులగణనకు జివొ నెంబరు 26ను విడుదల చేసి 150 కోట్ల రూపాయలను కేటాయించిందన్న విషయాన్ని బిసి నాయకులు తెలుసుకోవాలని ఆదివారం నాడిక్కడ పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బిసిల రిజర్వేషన్‌లను 33 శాతం నుంచి 22 శాతంకు తగ్గించిన పార్టీలను వదిలి 42 శాతంకు కట్టుబడిఉన్న కాంగ్రెస్ పార్టీపై బిసినాయకులు బురద చల్లడం సిగ్గు చేటని ఆయన విమర్శించారు. బిసిల రిజర్వేషన్‌ల శాతాన్ని బిఆర్ఎస్ తగ్గించినప్పుడు బిసి జన సమితి నేత రాజారాయాదవ్ వారి ఆధినేతను ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు.దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 50 శాతం రిజర్వేషన్‌లపై సిలింగ్ ఎత్తివేస్తామని ఎఐసిసి నేత రాహుల్‌గాంధీ హామీ ఇచ్చిన విషయాన్ని బిసి నేతలు గుర్తుకోవాలన్నారు. బిసిలకు ద్రోహం చేసిన బిఆర్ఎస్ నేతల మోచేతి నీళ్ళు తాగుతున్న ఈ బిసి ద్రోహులు కాంగ్రెస్ పార్టీపై విమర్శలు గుప్పించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ ప్రేరేపిత బిసి నాయకులు కాంగ్రెస్ పార్టీని విమర్శించడం మాని సిఎం రేవంత్‌రెడ్డికి సహకరించాలని కోరారు.

అభినయకౌశలం రవీనా రిషిత ద్వయ భరతనాట్య విన్యాసం

రవీనా, రిషితల భరత నాట్య రంగ ప్రవేశంలో ఒక దృశ్యం

నాంపల్లి, జూన్ 16 ప్రభాతవార్త : ప్రఖ్యాత నాట్యగురువు పశుమర్తి రామలింగశాస్త్రి చిన్నారి శిష్యుల ద్వయం రవీనా, రిషిత భరతనాట్య రంగ ప్రవేశం రసరమ్యం, ముగ్ధమనోహరంగాసాగింది. ఆదివారం రాత్రి నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో రవీనా, రిషితలు తమ భరతనాట్య రంగప్రవేశాన్ని ముందుగా నటరాజుకు పుష్పాంజలి సమర్పించి ప్రారంభించి ప్రదర్శన నిర్విఘ్నంగా కొనసాగేలా దీవించాలని గణనాథుని వేడుకుంటూ ప్రదర్శనను శుభారంభం కావించారు. అనంతరం గణేష పంచరత్నం, జతిస్వరం, శబ్దం, పదవర్ణం, కీర్తనం, తిల్లానా, మంగళం తదితర అంశాలను ఆంగిక స్వాతికాభినయాలతో శృతి లయబద్ధంగా అద్భుత హావభావాలను ప్రదర్శించి ప్రశంసలందుకొని విచ్చేసిన అశేష ప్రేక్షకులను కట్టిపడేశారు. గురువు రామలింగశాస్త్రి నట్టువాంగం, మృధు రవళి గాత్రం; ఎం.చంద్రకాంత్ మృదంగం; కె.సాయికుమార్ వయోలిన్; ఉమావెంకటేశ్వర్లు వేణువు, వి.శ్రీధరాచార్య ఘట్టంలతో వాద్యసహకారం అందించి ప్రదర్శనను మరింత రక్తికట్టించి ఆహుతులను మంత్రముగ్ధులను చేశారు. చివరిగా విచ్చేసిన అతిథులు చిన్నారి నర్తణీమణులు రవీనా, రిషితలను ఘనంగా సత్కరించారు.

అవిశ్రాంత కలం యోధుడు ద్వా.నా.శాస్త్రి

చిక్కడపల్లి, జూన్ 16 ప్రభాతవార్త: అవిశ్రాంత కలం యోధుడు ద్వా.నా.శాస్త్రి అని త్యాగరాయ గానసభ అధ్యక్షుడు కళావిఎస్. జనార్దనమూర్తి, ప్రముఖ సాహితీ విమర్శకులు రమణ వెలకమన్ని అన్నారు. ఎందరో మహోను భావులు మధురస్మృతులు కార్యక్రమంలో భాగంగా ఆదివారం సాయంత్రం త్యాగరాయ గానసభలో అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి అధ్యక్షతన ప్రముఖ సాహితీవేత్త, పరిశోధకులు డాక్టర్ ద్వా.నా.శాస్త్రి జయంతి సభ జరిగింది. ఈ సందర్భంగా జనార్దనమూర్తి, రమణ వెలమకన్ని మాట్లాడుతూ ద్వా.నా.శాస్త్రి ఉపన్యాసాలతో రికార్డులు సాధించారని, సివిల్స్ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులకు తెలుగు బోధించడం ద్వారా ఉత్తమ గురువుగా తన పేరును సార్థకం చేసుకున్నారన్నారు. రచయితగా, వక్తగా, కవిగా, గురువుగా, విమర్శకుడిగా అందరివాడుగా గుర్తింపు పొందిన వ్యక్తి ద్వానా.శాస్త్రి అని అన్నారు. అక్షరాన్ని అద్భుతంగా ప్రయోగిస్తూ రచనలు చేయడం ద్వారా ద్వానా.శాస్త్రి ప్రతిభకు నిదర్శనమన్నారు. తెలుగుభాషాభివృద్ధికి కలం పట్టిన వ్యక్తి ద్వానా.శాస్త్రి అని, ఆయన అక్షరకృషీవలుడు అని కీర్తించారు. ద్వానాశాస్త్రి అని పిలువబడే ద్వాదశి నాగేశ్వరశాస్త్రి వివిధ పత్రికలకు పలు సాహితీ ప్రక్రియలలో రచనలు అందించి సాహితీ ఖజానాగా గుర్తింపు పొందారన్నారు. ఎందరో గ్రంథాలకు సమీక్షలు నిర్మోహమాటంగా రాసిన శాస్త్రి ఎనబై పైగా వివిధ ప్రక్రియలలోరచనలు చేశారన్నారు. తెలంగాణ సాహిత్యవీణ పేరిట తెలంగాణలో లబ్ధ ప్రతిష్టులైన గ